ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి



మహబూబాబాద్

ఆదివారం 18 ఆగస్టు 2024

తళ్యుం.. తత్తళ్యుం..

..హే.. బాపు బంజారులం



- చెక్కు చెదరని లంబాడాల కట్టు, బొట్టు
- నాడు తండాల సంప్రదాయం.. నేడిదే ట్రెండ్

Sunday SPECIAL





సమాజంలో లంబాడా మహిళలది భిన్నమైన వస్త్రధారణ.. ఆ ప్రత్యేకమైన అలంకరణే వారి సౌందర్యం. రంగురంగుల అద్దాలు పొదిగిన రవికలు.. అవే రంగులు.. అద్దాలతో ఉన్న దుప్పట్టా.. మణికట్టు నుంచి మోచేతివరకు మందపాటి తెలుపురంగు గాజులు, చెవులకు పెద్దపెద్ద వెండి దిద్దులు.. మెడలో వెండి గొలుసులు, పాత రూపాయి నాణేలతో చేసిన హారాలు, కాళ్లకు వెండి కడియాలు, గజ్జెలు ధరించడం వారి సంప్రదాయం. అదే వారి సోయగం. ఇలా ఎన్నో ప్రత్యేకతలు కలగలిసిన వేషధారణలో ఆ మహిళలు నడిచొస్తున్నా.. పాదం కదిపి జానపదానికి నృత్యం చేసినా ఆ గజ్జెల సవ్వడి వినసొంపుగా ఉంటుంది. ఇదంతా ఒకప్పటి మాట. ఆధునిక పోకడల్లో క్రమంగా ఈ వేషధారణలో కొంత మార్పులొచ్చాయి. ఈ తరం లంబాడా మహిళలు కూడా ఈ వస్త్రధారణపట్ల ఆసక్తి చూపని పరిస్థితులు. కానీ ట్రెండ్ మారుతోంది. మళ్లీ లంబాడా వస్త్రధారణవైపు దృష్టి మళ్లుతోంది. 'పాతకు సలాం.. ఇదే మా నయా ట్రెండ్' అంటూ గిరిజన మహిళలు తమ సంప్రదాయ దుస్తులు ధరించడం.. వేడుకలకు హాజరవడం కనిపిస్తోంది. అంతేకాదు ఫ్యాషన్ షోలతో పాటు వేడుకల్లో ఈ అలంకరణలు జిగేల్ మంటున్నాయి.

- మహబూబాబాద్ ఎడ్యుకేషన్

7

20న మానుకోట జాబ్ మేళా

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 17 : హైదరాబాద్ హెటిరో లాబ్స్ లిమిటెడ్ కంపెనీలో అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈనెల 20న మహబూబాబాద్ జిల్లా ఉపాధిశాఖ కార్యాలయంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 28 సంవత్సరాల వయసు కల్గిన అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు అర్హులని, ఆసక్తి గల వారు జాబ్ మేళాకు హాజరై ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు సంస్థ హెచ్‌ఆర్ దుర్గాప్రసాద్ సెల్ : 81210 40350ను సంప్రదించాలని సూచించారు.



7

నగరంలో కీర్తిసురేష్

'జోస్ అలుక్కాస్' ప్రారంభానికి హాజరు

బాలనటిగా.. ఆ తర్వాత హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని.. తెలుగుతో పాటు పలు భాషల్లో నటిస్తూ అలరిస్తున్న 'మహా నటి' కీర్తిసురేష్ శనివారం నగరంలో సందడి చేశారు. హనుమకొండలోని నక్కలగుట్టలో జోస్ అలుక్కాస్ బంగారు ఆభరణాల షోరూమ్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి, జోస్‌అలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ అలుక్కా, పాల్ జే, అలుక్కా, జాన్ అలుక్కాతదితరులు పాల్గొన్నారు.

- కాళోజీ జంక్షన్



కొత్తగూడలో మూసిఉన్న దుకాణాలు



మానుకోట పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐక్య వేదిక నేతలు

బంద్ విజయవంతం

- బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను ఖండిస్తూ ర్యాలీలు
- జిల్లాలో తెరుచుకోని వాణిజ్య, వ్యాపార సముదాయాలు
- పాల్గొన్న బీజేపీ, వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్, హిందూ సంఘాలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17 : బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా హైందవ సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా ముగిసింది. వ్యాపార, ప్రైవేట్ పాఠశాలలు, హోటళ్లు, సినిమా హాళ్లు షాపింగ్ మాల్స్, బ్యాంకులను బంద్‌చేసి వ్యాపారులు బంద్‌లో పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హైందవ సంఘాల ఐక్యవేదిక నాయకులు మొసంగి మురళి, గరిపెల్లి వెంకటేశ్వర్లు, గోపాల్ గిలడా మాట్లాడారు. జిల్లా బంద్‌ను విజయవంతం చేసినందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు క్యాచువల్ శ్యాంసుందర్‌శర్మ, దార ఇందుభారతి, ప్రశాంత్, బద్రినాథ్, శ్రావణ్, వినయ్, రమేష్, రాజు, నరేష్, కార్తీక్, లక్ష్మణ్, ఆకారపు విశ్వనాథం పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో..

తొర్రూరు పట్టణంలో బీజేపీ, విశ్వహిందూ పరిషత్, ఆర్‌ఎస్‌ఎస్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి, బంద్ నిర్వహించారు. వ్యాపారులు హోటళ్లు, షాపులను మూసివేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవిబాబు, పులిందర్, కుమార్, యాకయ్య, నవీన్, రాంబాబు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

- మరిపెడ మునిసిపల్‌కేంద్రంలో బీజేపీ, విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఈకార్యక్రమంలో గంధసిరి కృష్ణ, గుండగాని వేణు, బోనగిరి సురేష్, తల్లాడ సురేష్, వంగపెల్లి భరత్, ఉప్పల నాగేశ్వర్‌రావు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గంగాధర్, భూక్య శ్రీను, సుధాకర్ పాల్గొన్నారు.
- గార్లలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ బంద్ కార్యక్రమంలో విమల్‌కుమార్‌జైన్, బుచ్చిబాబు, గుండెబోయిన నాగమణి, దేవానాయక్, జస్వంత్‌ఠాగూర్, ఈర్యనాయక్ పాల్గొన్నారు.
- దోర్నకల్‌లో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందు పరిషత్, హిందువాహిని, భజరంగదళ్ ఆధ్వర్యం లో ఎన్టీఆర్ సర్కిల్‌నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరంబంద్ చేపట్టారు. కార్యక్రమంలో సునీల్‌కుమార్‌పాట్నీ, దేవాసింగ్, గణేష్‌నాయక్, రెహమాన్, గఫూర్, బిజ్జుభట్టడ్, ద్వారక, సుదర్శన్, తోట అప్పారావు, బసనబోయిన ఉపేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.
- కొత్తగూడలోబీజేపీ, ఏబీవీపీ, భజరంగదళ్, విశ్వహిందు పరిషత్, హిందువాహిని, గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, బంద్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా వనబంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ నవీన్‌నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి, నాయకులు తోటకూరి మధు, చవ్వ రాంచందర్, బోనాల ప్రవీణ్, తుపాకుల పరిశురాం, రవి, హరిలాల్, బిక్షపతి, పాల్గొన్నారు.



దోర్నకల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు



కొత్తగూడలో అధికారులతో మాట్లాడుతున్న చిత్రామిశ్రా

స్కూళ్లల్లో మరమ్మతు పనులు చేయించాలి

- ఏకలవ్య గురుకులాన్ని పొగుళ్లపల్లికి తరలించాలి
- ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా

కొత్తగూడ, ఆగస్టు 17 : ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల, స్పోర్ట్స్ పాఠశాలలో మరమ్మతు పనులు చేయించాలని ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా సూచించారు. శనివారం కొత్తగూడలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల, స్పోర్ట్స్ పాఠశాలను ఆమె పరిశీలించారు. ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల, స్పోర్ట్స్ పాఠశాలల్లో దోమలు, ఈగలు, కీటకాలు రాకుండా కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయాలని చిత్రమిశ్రా ఆదేశించారు. విద్యార్థులకు తాగునీరు అందంచేందుకు ఆర్‌వో మిషన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పొగుళ్లపల్లిలో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలను పరిశీలించారు. విద్యుత్ సరఫరా, విద్యార్థుల వసతిపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలను కొత్తగూడ నుంచి పొగుళ్లపల్లికి తరలించేందుకు పనులను వేగవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఐటీడీఏ డీఈ చందర్‌రావు, ఏఈ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17 : మహబూబాబాద్ జిల్లా కేంద్రం పాతబజారులో పలు కాలనీల్లో ఆదివారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు టౌన్-1 ఏఈ సంగీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జగ్జీవన్‌రాం కాలనీ, రామన్నపేట కాలనీ, హౌజింగ్‌బోడ్‌కాలనీ, యశోదగార్డెన్, వీఆర్‌ఎన్ గార్డెన్, బెస్త బజారు, ఎస్సీ కాలనీ, శివాలయం టెంపుల్, నర్సంపేట బైపాస్, గుమ్ముడూరు, మందుల బజారు, గోగుల మల్లయ్య బజారు, బస్టాండ్ బజార్, మార్కండేయ టెంపుల్, వెంకట్రామ థియేటర్‌ఏరియా, ఎంవీమాల్ ఏరియా, పోస్టాఫీస్ ఏరియాల్లో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అర్హులకు పోడు పట్టాల పంపిణీకి కార్యాచరణ

- పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలి
- తిరస్కరిస్తే.. కారణాలను స్పష్టంగా తెలుపాలి
- వీసీలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ



మంత్రి నిర్వహించిన వీసీలో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : అర్హులకు పోడు పట్టాలు అందించేందుకు పటిష్ఠ కార్యాచరణను అమలు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఆమె పోడు భూములపై జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్వోఎఫ్‌ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, తదితర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నతాధికారులు వివరించారు ఆర్వోఎఫ్‌ఆర్ చట్టం ప్రకారం 13 డిసెంబరు 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు లేదా, మూడు తరాల పాటు సాగు చేసిన గిరిజనేతరులు పోడు భూముల పట్టాలు పొందడానికి అర్హులని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735 మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676 ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేశామని ఉన్నతాధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఆమోదించిన ఆర్వోఎఫ్‌ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారులకు చేరాయో! లేదో? నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. పోడు భూముల పట్టాల కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉన్నవారికి పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులను తిరస్కరిస్తే అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదికలను అందించాలన్నారు.

కొత్తగా అడవుల నరికివేత జరగకుండా చూడాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావనను తొలగించే విధంగా అధికారులుపని చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ భూముల్లో చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. స్మగ్లింగ్ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పోడు భూముల పట్టాల పెండింగ్ దరఖాస్తులను మరోసారి పరిశీలించి ఆర్వోఎఫ్‌ఆర్ చట్టం ప్రకారం అర్హులందరికి పట్టాలందజేయాలని చెప్పారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూముల్లో రైతులు ఆయిల్ ఫామ్, జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా సూచనలు చేయాలన్నారు. ఈ వీసీలో హైదరాబాద్‌లో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, మానుకోట నుంచి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా అటవీ శాఖ అధికారి బి.విశాల్ పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పూర్తి చేయాలి

- ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్



మాట్లాడుతున్న సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17 : నూతన చట్టాలను అనుసరిస్తూ జిల్లాలోని ఆయాపోలీస్‌స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసులనుత్వరితగతిన పూర్తి చేయాలని ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసులు, హత్య, అత్యాచారం, పోక్సో కేసుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతన చట్టాలను అనుసరిస్తూ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్‌నేరాలపై గ్రామీణ ప్రాంతాల్లోని వారికి అవగాహన కల్పించాలన్నారు. నిందితుడికి శిక్ష పడినప్పుడే ప్రజలకు పోలీస్‌శాఖపై నమ్మకం కలుగుతుందన్నారు. సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు, డీసీఆర్బీ సీఐ సత్యనారాయణ, రూరల్ సీఐ సర్వయ్య, టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విస్మరించొద్దు

- జిల్లా కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి



మాట్లాడుతున్న జడ్జి తిరుపతి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 17 : ప్రభుత్వ నిధులచే నిర్వహించబడు తున్న గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సర్కార్ కల్పిస్తున్న వసతులను విస్మరించొద్దని మహబూబాబాద్ జిల్లా కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జీ తిరుపతి సూచించారు. మానుకోట పట్టణం శివారు పత్తిపాకలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు, హైదరాబాద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిధులచే నిర్వహించబడుతున్న జిల్లాలోని అన్ని సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, సంబంధిత అధికారులతోపాటు జిల్లా కలెక్టర్, రాష్ట్ర హైకోర్టు, జిల్లా ప్రధాన న్యాయమూర్తులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ నెల జిల్లాలోని అన్నిరకాల వసతిగృహాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై తగు చర్యల నిమిత్తం అధికారులకు నివేదిక పంపడం జరుగుతుందన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తొలుత పాఠశాల వంట గది, స్టోర్ రూం, బాత్రుములను పరిశీలించారు. సమావేశంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వర్‌రావు, న్యాయవాదులు మహేందర్, బాలాజీ, ప్రిన్సిపాల్ రాజేష్, వార్డెన్ పాల్గొన్నారు.



నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహిస్తున్న ఐఎంఏ ప్రతినిధులు, వైద్యులు, జూనియర్ డాక్టర్లు

జూనియర్ డాక్టర్ హత్యకు నిరసనగా ఐఎంఏ ఆందోళన

- జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఓపీ సేవలు బంద్
- నల్లబ్యాడ్జీలు ధరించి వైద్యుల ర్యాలీ, ఆందోళన
- నిందితులను శిక్షించాలని డిమాండ్


వివరాలు : 8లో..



హనుమకొండ నక్కలగుట్టలో జోస్ అలుక్కాస్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

అట్టహాసంగా 'జోస్ అలుక్కాస్' ప్రారంభం

కాళోజీ జంక్షన్, ఆగస్టు 17: బంగారు ఆభరణాల విక్రయాల్లో రిటైల్ రంగంలో అగ్రగామి సంస్థ అయిన జోస్ అలుక్కాస్ హనుమకొండలోని నక్కలగుట్టలో సరికొత్త షోరూమ్‌ను శనివారం ప్రారంభించింది. షోరూమ్‌ను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా పాల్గొనగా, సినీ నటి కీర్తిసురేష్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. వేడుకలో జోస్ అలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ అలుక్కా, పాల్ జే, అలుక్కా, జాన్ అలుక్కా పాల్గొన్నారు. ప్రారంభోత్సవం నాటి నుంచి ఈ నెల 21 వరకు రూ.60వేల విలువైన బంగారు, వజ్రాభరణాలు కొనుగోలు చేసిన కస్టమర్లకు ప్రోత్సాహకంగా ఒక బంగారు నాణాన్ని ఉచితంగా అందిస్తున్నారు. ఇంకా అదనంగా వజ్రాలపైన 20 శాతం తగ్గింపు, ప్లాటినం ఆభరణాలపైన 7 శాతం తగ్గింపును నిర్వాహకులు ప్రకటించారు. షోరూమ్‌లో ప్రతీ ఆభరణం కొనుగోలుతో ఒక బహుమతిని కూడా అందజేస్తున్నారు. అలాగే వివాహ ఆభరణాల కొనుగోళ్లపై ప్రత్యేక తగ్గింపులు చేయనున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జోస్ అలుక్కా మాట్లాడుతూ.. షోరూమ్‌లో విస్తృతమైన, ఆకర్షణీయమైన కలెక్షన్లతో నింపినట్లు వివరించారు. కస్టమర్లు హాల్‌మార్కు కలిగిన పాత బంగారాన్ని కొత్త బంగారు ఆభరణాలతో మార్పిడి చేసుకొని వాటితో లభించే లాభాలను పొందాలన్నారు. ఇక్కడ బంగారం, వజ్రాలు, వెండి, ప్లాటినం, కలెక్షన్లు, అత్యాధునిక డిజైన్లు లభ్యమవుతాయని అన్నారు. కాగా,60వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆరు ఎంజీ ఆస్టర్, కార్లు, గృహోపకరణాలు, బంగారునాణాలతో సహా సుమారు రూ.6కోట్ల బహుమతులను ప్రకటించింది.



'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్ హరీష్‌కు జాతీయ అవార్డు



హనుమకొండ టౌన్, ఆగస్టు 17: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ -2024 పోటీల్లో 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్ వీరగోని హరీష్‌కు బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు దక్కింది. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా 500 ఎంట్రీలు రాగా, వీరగోని హరీష్ తీసిన వరం గల్ వేయిస్తంభాల ఆలయం ఫొటోకు అవార్డు దక్కింది. ఈ సందర్భంగా హరీష్‌ను 'ఆంధ్రజ్యోతి' బ్రాంచ్ మేనేజర్ వర్ధినేని రఘుపతిరావు, ఎడిషన్ ఇన్‌చార్జ్ కొల్లు రాజేష్, బ్యూరో చీఫ్ తడక రాజనారాయణ, తదితరులు అభినందించారు.

తయ్యం.. తత్తయ్యం..

చెక్కు చెదరని లంబాడాల కట్టు, బొట్టు నాడు తండాల సంప్రదాయం.. నేడిదే ట్రెండ్

..హే.. బాపు బంజారులం..



మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 17 : 'తయ్యం..తత్తయ్యం.. తయ్యం.. తత్తయ్యం... హే... బాపు బంజారులం..' ఈ జానపద గేయం తెలంగాణ ప్రతీ పల్లెలో మారుమోగుతూ ఉంటుంది. ప్రధానంగా గిరిజన ప్రాబల్య ప్రాంతాలతో పాటు గిరిజనేతర ప్రాంతాల్లోనూ జోష్ నింపే ఈ జానపద గేయాన్ని పాఠశాలలు, కళాశాలల వార్షికోత్సవాలే కాదు.. ప్రతీ కార్యక్రమంలోనూ ఈ సంప్రదాయ నృత్యం చేస్తూ కనిపిస్తుంటారు. బంజార సంప్రదాయ దుస్తులు ధరించిన పిల్లలు.. మహిళలు పాదం కదుపుతారు. అయితే ఇక్కడో ప్రత్యేకత ఉంది. వీరు ధరించే దుస్తులు, ఆభరణాలు పూర్వకాల బంజారాల సంప్రదాయానివే అయినా ప్రస్తుతం అవి నయా ట్రెండ్‌గా.. పార్టీవేర్ దుస్తులుగా మారిపోతున్నాయి. ఫ్యాషన్ షోలతో పాటు పార్టీల్లో ఈ అలంకరణలు, దుస్తులు అందరినీ అలరిస్తున్నాయి. ఇలా చెక్కుచెదరని బంజారా సంప్రదాయ వైభవంపై ఆదివారం ప్రత్యేక కథనం.

అనేక రంగులు.. హంగులు..

రంగురంగుల అద్దాల రవిక, అవే రంగులు.. నెత్తిన అద్దాలు పొదిగిన దుప్పట్టా లాంటి వస్త్రం, మణికట్టు నుంచి మోచేతివరకు ప్రత్యేకంగా తయారు చేసిన మందపాటి గాజులు, చెవ్వులకు పెద్దపెద్ద వెండి దిద్దులు..... మెడలో వెండి గొలుసులు....అదే స్థాయిలో పాత రూపాయి నాణేలతో తయారు చేసిన గొలుసులు ధరించడం లంబాడా మహిళల సోయగం. ఈ వేషధారణలో లంబాడా మహిళలు నడుస్తున్నా.. పాదం కదిపి ఆడినా గజ్జెల సవ్వడి శబ్దం వినసొంపుగా ఉంటుంది. ఇదంతా ఒకప్పటి మాటే. ఆధునిక పోకడల్లో కొంత మార్పు చోటు చేసుకున్నా.. మళ్లీ 'పాతకు సలాం' అంటూ ఈ సంప్రదాయ అలంకరణలు నయా ట్రెండ్‌గా మారుతున్నాయి. లంబాడా మహిళలు తమ సంప్రదాయ దుస్తులను ధరించి వివాహ, ఇతర వేడుకల్లో పాల్గొనడం మళ్లీ పెరుగుతోంది.

ఈ ట్రెండ్ వ్యాపారానికి డిమాండే...

లంబాడాల సంప్రదాయ దుస్తులు, అలంకరణ వస్తువులు ప్రత్యేకంగా తయారు చేసి విక్రయించే వ్యాపారానికి మళ్లీ డిమాండ్ వచ్చేస్తోంది. ఒకప్పుడు దుస్తులను పట్కారోలుగా వ్యవహరించే బీసీ వర్గానికి చెందిన కొందరు మాత్రమే తయారు చేసేవారు. నయా ట్రెండ్‌గా దీనికి మార్కెట్ పెరుగుతుండడంతో అన్నివర్గాల వారు ఈ దిశగా దుస్తుల తయారీకి ఆసక్తి చూపుతున్నారు. పాఠశాలల వార్షికోత్సవాలు, గణతంత్ర, స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జానపద నృత్యాలు చేసే కళాబృందాలు, ఫ్యాషన్ షోల సందర్భంగా వీటికి గిరాకీ ఉంటోంది.

సంప్రదాయ దుస్తులివే..

ప్రధానంగా సంప్రదాయ దుస్తులు, వస్తువులో కాంఢ్లీ(జాకెట్), పాట (ముసుగు), కడపాలు, గాజులకు ముందు వేసే చలియా, బేగార్లు, వంకిడీలు, బలియాలు, కాంట్లీగుగ్గురా, చట్కియా (మట్టెలు), కస్సె, కాలిగజ్జెలు, గజ్జెల లాగులు లభిస్తున్నాయి.

దుస్తులు, రేట్లు....

కాంఢ్లీ జాకెట్లు రూ.1000, పాట రూ.450, కడపాపైన్ రూ.100, 12గాజులకు రూ.200, వాంకిడీ జత రూ.1000, కాంట్లీగుగ్గురా ఒక్కటికి రూ.20, చట్కియా (మట్టెలు) రూ.150, కస్సె జత రూ.800, కాలిగజ్జెలు జత రూ.800పైగా, గజ్జెల లాగులు రూ.2000, అంగూతర పెద్దవేలు మట్టెలు రూ.160 ఉన్నాయి.

ప్రోత్సహిస్తే మా కుటుంబాలకు జీవనోపాధి

ఎ. మదన్, లంబాడా గాజుల వ్యాపారి, మహబూబాబాద్



ఒకప్పుడు బాగానే నడిచిన లంబాడా గిరిజనులు సాంప్రదాయ దుస్తుల వాడకం క్రమంగా తగ్గింది. కానీ ఇప్పుడిప్పుడే కాస్త పుంజుకుంటోంది. అత్యధికంగా గిరిజనులు ఉండే మానుకోట ప్రాంతంలో ఒకప్పుడు 15 షాపుల్లో కేవలం గిరిజన సంప్రదాయ దుస్తులనే విక్రయించే వారు. రానురాను గిరిజన దుస్తులపై మోజు తగ్గడమో.. పాశ్చాత్య దుస్తులపై వ్యామోహం పెరగడమో గిరిజన సాంప్రదాయ దుస్తులను కొనుగోలు చేసే వారు తక్కువయ్యారు. అయినా ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా ఈ దుస్తులను కోరుతూ.. రావడం మా వృత్తికి ఆశాజనకం. సంప్రదాయ దుస్తుల తయారీకి ప్రభుత్వం ప్రోత్సహిస్తే మా జీవనోపాధి మెరుగుపడుతుంది.

శైలజకు జేఎన్‌టీయూ డాక్టరేట్



వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 17: వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పోకల శైలజకు జేఎన్‌టీయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. ప్రొఫెసర్ గురురావు పర్యవేక్షణలో నావెల్ సెక్యూటర్ మల్టీ పాత్ రౌటింగ్ అల్గారితమ్ ఫర్ మొబైల్ అడ్‌హక్ నెట్‌వర్క్ అనే అంశంపై శైలజ సమర్పించిన పరిశోధన గ్రంథానికి ఆమెకు జేఎన్‌టీయూ డాక్టరేట్ డిగ్రీని ప్రకటించింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంతో పాటు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.


గార్ల సీహెచ్‌సీ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు, సిబ్బంది


తొర్రూరు బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు


ఓపీ బంద్ కావడంతో రోగులు లేక వెలవెలబోయిన మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి


మానుకోటలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఐఎంఏ ప్రతినిధులు, వైద్యులు, జూనియర్ డాక్టర్ల ఆందోళన

జిల్లాలో ఐఎంఏ ఆధ్వర్యంలో నిరసనలు

- జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటనపై ఆందోళనలు
- సర్కార్, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఓపీ సేవలు బంద్
- నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 17 : కోల్‌కత్తాలో మహిళా జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం ఆందోళనలకు శ్రీకారం చుట్టింది. ఐఎంఏ దేశవ్యాప్త నిరసనలో భాగంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో 24 గంటల పాటు అత్యవసర సేవలు మినహా ఓపీ సేవలను బంద్ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రితో పాటు జిల్లాలోని సర్కార్ ఆస్పత్రులు, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇన్ పేషేంట్ల (అత్యవసర వైద్యం అవసరమున్న వారికి)కు మాత్రమే వైద్య సేవలందించారు. జిల్లా కేంద్రంలో ఐఎంఏ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి నుంచి నెహ్రూసెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ డాక్టర్లు, వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. కాగా, వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో నిత్యం రోగులతో కిక్కిరిసే జిల్లా ప్రభుత్వ నరల్ ఆస్పత్రి ఓపీ సేవలు నిలిపి వేయడంతో జనంలేక బోసిపోయి కన్పించింది. ఓపీ నిలిచిపోవడంతో రోగులు కాస్త ఇబ్బంది పడ్డారు. ఓపీ సేవలు బంద్ అని తెలియని వారు ఆస్పత్రికి వచ్చి వెనుతిరిగి వెళ్లి పోయారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

జిల్లా ఐఎంఏ అధ్యక్షుడు బానోత్ నెహ్రూరాథోడ్

కోల్‌కత్తా మెడికల్ కళాశాలలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య చేసినదుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా ఐఎంఏ అధ్యక్షుడు బానోత్ నెహ్రూరాథోడ్, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, సీనియర్ వైద్యుడు రూప్‌లాల్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా మహిళ డాక్టర్లకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే చట్టాలను పకడ్బందీగా రూపొందించి, దోషులను శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్వాయి సౌజన్య, ప్రమోద్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, బి.వెంకట్రాములు, బి.అనిల్‌గుప్తా, చాపల రంజిత్‌రెడ్డి, తల్లాడ సతీష్, డోలి సాయికిరణ్ పాల్గొన్నారు.

- ట్రైనీ వైద్యవిద్యార్థినిపై అత్యాచారం చేసి హత్యచేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో సంఘం ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. నాయకులు గౌతం, సుహిత, శృతి, గణేష్, రామచంద్రన్, సాయికుమార్, దేవేందర్, మల్లి ఖార్జున్, నితిన్, జశ్వంత్, రామ్‌లాల్, అభిలాష్, శ్రీనివాస్, లక్ష్మణ్, యాకయ్య పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో..

తొర్రూరు ప్రైవేట్ ఆస్పత్రులు, నర్సింగ్‌హోమ్‌ల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాంనర్సయ్య, స్వరూప్‌కుమార్, కిరణ్‌నాయక్, ప్రవీణ్‌నాయక్ పాల్గొన్నారు.

- గార్ల ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. హన్మంతరావు, రాజ్‌కుమార్, మంగీలాల్, కళ, ఉమ పాల్గొన్నారు.
- కొత్తగూడలో ఎన్డీ నాయకులు శ్రీశైలం, మంగన్న, నారాయణరెడ్డి, వెంకన్న, రమేష్ పాల్గొని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
- నెల్లికుదురులో సీపీఐ ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైస స్వామి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, తూటి వెంకట్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.
- గూడూరు సీహెచ్‌సీ, అయోధ్యపురం, తీగలవేణి పీహెచ్‌సీల ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించి గూడూరు మెయిన్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. డాక్టర్‌లు యమున, ప్రత్యూష, విరాజిత, మౌనిక, రాంబాబు, శివమురళి, ప్రతిభ, నరేష్, వైద్య సిబ్బంది లవారం, మేరీ, లోక్యనాయక్, హేమలత, సర్దార్‌బాబు, నరేందర్‌రెడ్డి, లాలు, పారామెడికల్ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.
- మరిపెడ పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది ఆస్పత్రి ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పీజీ వైద్యురాలిపై జరిగిన అఘాయిత్యాన్ని వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి, కృష్ణ, సుదర్శన్, ఆచార్య లక్ష్మి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పాపయ్యపేట సొసైటీ గోదాం సేల్స్‌మెన్ సస్పెన్షన్

చెన్నారావుపేట (వరంగల్ జిల్లా), ఆగస్టు 17 : మండలంలోని పాపయ్యపేట సొసైటీ గోదాంలో పని చేస్తున్న సేల్స్‌మెన్‌ను సస్పెండ్ చేసినట్లు డీసీవో సంజీవరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని గోదాంలో ఉన్న యూరియాను సేల్స్‌మెన్ మంచాల శ్రీనివాస్ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ఓ ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణానికి అక్రమంగా 78 బస్తాల యూరియాను తరలించ్చారనే విషయంపై వ్యవసాయ శాఖాధికారులు విచారణ చేపట్టారు. ఈ నివేదిక ఆధారంగా జిల్లా సహకార సంఘం అధికారులు సేల్స్‌మెన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

'కార్మికుల వేతనాలు చెల్లించాలి'

నెల్లికుదురు, ఆగస్టు 17 : జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో బాలరాజుకు వినతి పత్రం అందజేశారు సీఐటీయూ మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు మాట్లాడుతూ జీపీ కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుం దన్నారు. సీపీఎం మండల కార్యదర్శి పెరమాండ్ల తిలక్, బాబాగౌడ్, జీపీ కార్మికులు బొల్లం ఎల్లయ్య, మయ్య రాము, రామ్‌కోటి, హెచ్ మల్లయ్య, ఇద్దయ్య, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

ఇసుక డంప్‌లను పరిశీలించిన తహసీల్దార్

నెల్లికుదురు, ఆగస్టు 17 : మండలంలోని రామన్నగూడెంలో శనివారం ఇండ్లల్లో నిల్వ చేసిన ఇసుక డంపులను తహసీల్దార్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిల్వచేసిన 12 ఇసుక డంపులను పరిశీలించామని విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై రమేష్‌బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై సీహెచ్ రమేష్‌బాబు

నెల్లికుదురు, ఆగస్టు 17 : సైబర్ నేరాల పట్ల గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సీహెచ్ రమేష్‌బాబు తెలిపారు. రామన్నగూడెంలో శనివారం గ్రామస్థులకు నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని జాగ్రత్తగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్‌చేసి బ్యాంక్ ఎకౌంట్, ఆధార్‌కార్డు సమాచారం అడుగుతారని, ఆ సమాచారం ఇవ్వవద్దన్నారు. గుడుంబా, గంజాయి, గుట్కాల నివారణకు గ్రామస్థులు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో పుస్తకాల పంపిణీ

ఇనుగుర్తి, ఆగస్టు 17 : చిన్నముప్పారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్‌విద్య విజ్ఞాన్ ప్రాజెక్టు సేవలో భాగంగా మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష పుస్తకాలతో పాటు ఇంగ్లీష్ డిక్షనరీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎన్ఐటీ వరంగల్ పూర్వ విద్యార్థి, శాస్త్రవేత్త మోహన్, సేవసైనిక్ రమేష్ విద్యార్థులకు అందజేశారు. ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను పాఠశాల హెచ్ఎం బి.రవీందర్ అభినందించారు. నాగరాజు, ప్రమోద్‌కుమార్, శ్రీనివాస్, నగేష్, తారీక్‌ఖాన్, శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి

- డీఎల్‌పీవో కనకదుర్గ


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కనకదుర్గ

కేసముద్రం, ఆగస్టు 17 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే విషయంపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించాలని డీఎల్‌పీవో కనకదుర్గ అన్నారు. మండలంలోని కల్వల జడ్పీ ఉన్నతపాఠశాలలో శనివారం 'స్వచ్ఛదనం-పచ్చదనం' అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం సమావేశంలో డీఎల్‌పీవో మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ ఇళ్లలోని చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగిస్తూ శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి బండారు నరేందర్, పీఎస్ హెచ్ఎం కళ్లెం వీరారెడ్డి, కార్యదర్శి అరుణ్‌జ్యోతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాంకేతికత నైపుణ్యాన్ని పెంచుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

కేసముద్రం, ఆగస్టు 17 : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు, యువకులు తమకు అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకొని నైపుణ్యాన్ని పెంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. కేసముద్రం బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం యూట్యూబ్ సహాయంతో స్కేటింగ్ నేర్చుకున్న బాలుడు ధరావత్ అఖిల్‌ను మాజీ ఎమ్మెల్యే శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ బాలుని ప్రతిభను 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించి వెలుగులోకి తీసుకువచ్చిందని గుర్తుచేశారు. అఖిల్‌ను స్ఫూర్తిగా తీసుకొని అందుబాటులో ఉన్న ఇంటర్‌నెట్‌ను తమ అభివృద్ధి కోసం యువకులు వినియోగించుకోవాలని అన్నారు. మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేష్, మండల పార్టీ అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, కముటం శ్రీనివాస్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, ధరావత్ భీమానాయక్, బుర్ర కుమార్, సాయి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సహాయం


కల్వలలో బియ్యం సహాయం అందజేస్తున్న చిలువేరు సమ్మయ్యగౌడ్

కేసముద్రం, ఆగస్టు 17 : మండలంలోని కల్వలలో చిరగాని కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ 50కిలోల బియ్యం, నెలకు సరిపడు సరుకులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, ఓరుగంటి వెంకన్న, మోడెం వెంకటేశ్వర్లు, గండి వీరేందర్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ పాల్గొన్నారు.

నేడు పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు పోలింగ్

కొత్తగూడ, ఆగస్టు 17 : కొత్తగూడలో పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు ఆదివారం పోలింగ్ నిర్వహిస్తున్నట్టు పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు కుసుమ రాజన్‌బాబు పేర్కొన్నారు. కొత్తగూడలోని ద్విచక్రవాహనాల షోరూంలో పోలింగ్ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటింగ్ పద్ధతిలో రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకోనున్నట్టు పేర్కొన్నారు. పద్మశాలీ సంఘం సభ్యులు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్‌లో పాల్గొని, తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

లైబ్రరీకి మహాత్ముడి జీవిత చరిత్ర పుస్తకాలు


జిల్లా గ్రంథాలయానికి పుస్తకాలను అందజేస్తున్న స్వాతంత్ర్య సమరయోధుడు నూకల లింగారెడ్డి

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 17 : జిల్లా కేంద్ర గ్రంథాలయానికి హైదరాబాద్ గాంధీ ట్రస్ట్ నిధి ఆధ్వర్యంలో మహాత్ముడు గాంధీజీ జీవిత చరిత్ర పుస్తకాలను అందించారు. గాంధీ ట్రస్ట్ నిధి చైర్మన్ కోదాటి రంగారావు పంపించిన 201 గాంధీజీ జీవిత చరిత్ర పుస్తకాలను స్వాతంత్ర్య సమరయోధులు నూకల లింగారెడ్డి, సమర యోధుల వారసుల సంఘం రాష్ట్ర ప్రతినిధులు బోనగిరి రవీంద్రగుప్తా, సింగు రమేష్ ద్వారా జిల్లా గ్రంథాలయంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో మహనీయులు చేసిన త్యాగాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో గ్రంథాయాలనికి మహాత్ముడి జీవిత చరిత్ర పుస్తకాలను అందించినట్లు చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాలను స్మరించ కుంటూనే వాటిని భావితరాలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జి.విజేందర్, రుద్రారపు వీరేందర్ పాల్గొన్నారు.

పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది

- ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్


ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న పదోన్నతి పొందిన కానిస్టేబుళ్లు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17 : ఉద్యోగ రీత్యా పదోన్నతి పొందితే మరింత బాధ్యత పెరుగుతుందని ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ అన్నారు. పోలీస్‌కానిస్టేబుల్ నుంచి హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన నలుగురు కానిస్టేబుళ్లు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించి, మాట్లాడారు.పదోన్నతి పొందిన వారిలో సీరోలు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహి స్తున్న సీహెచ్.రవీందర్‌ను ఏఆర్‌కు అటాచ్ చేశారు. నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శంకరయ్య, కొత్తగూడ పోలీస్‌స్టేషన్‌లో కాని స్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గణపతిరావు, కురవి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అశోక్‌రెడ్డిలకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు.

మానుకోట ట్రాఫిక్ ఎస్సైగా నాగేశ్వర్‌రావు బాధ్యతలు

మహబూబాబాద్ ట్రాఫిక్ ఎస్సైగా డి.నాగేశ్వర్‌రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఏస్బీగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వర్‌రావును ఇటీవల బదిలీలో మహబూబాబాద్ ట్రాఫిక్ ఎస్సైగా వచ్చారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండ పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

'సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి'

- జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి మురళీధర్


జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న క్లస్టర్ పరిధిలోని వైద్యులు

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 17 : వర్షకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి జి. మురళీధర్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదయ్యే అవకాశంఉన్నందున జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చే రోగులకు ప్లేటులెట్స్ తగ్గుతున్నవారి వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. ఎన్ఎస్ఐ ఏజీ పాజిటివ్ వచ్చిన ప్రతి కేసును డెంగీగా నిర్ధారించకుండా నిర్ధారణ కోసం ఎలిసా టెస్ట్ కోసం తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు పంపించాలన్నారు.

వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

- తొర్రూరు : వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి మురళీధర్ అన్నారు. శనివారం తొర్రూరు ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించి, వైద్యులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వైద్యులు స్థానికంగా ఉండి విధులు నిర్వర్తించాలన్నారు. స్థానికంగా ఉండని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పనిచేసే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని తెలిపారు. ప్రతీరోజు ఓపీ, ఐపీ, ఆన్‌లైన్ నమోదు తదితర వివరాల నివేదిక అందించాలన్నారు. వైద్యులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ వైద్యులకు రక్షణ కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని క్లస్టర్ పరిదిలోని వైద్యులు డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మీరజ్, జ్వలిత, ప్రియాంక, మానస, సిబ్బంది తదితరులు ఉన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం

తొర్రూరు, ఆగస్టు 17 : నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు కష్టపడిన నాయకుడు ముద్దం శ్రీనివాస్‌రెడ్డి అని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, అమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్‌రెడ్డి కొనియాడారు. శనివారం సీపీఐ రాష్ట్ర నాయకుడు ముద్దం శ్రీనివాస్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం పార్టీ నిర్వహించిన పోరుబాటలో పోరాటం నిర్వహించిన నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బందు మహేందర్, క్రాంతి, లక్ష్మణ్, ఎల్లయ్య, వీరన్న, వెంకన్న, శ్రీశైలం, కుమార్ పాల్గొన్నారు.

పెసా కమిటీలు బాధ్యతగా పనిచేయాలి

- ప్రజా సంఘాల నాయకులు

కొత్తగూడ, ఆగస్టు 17 : దేశంలోని ఐదోషెడ్యూల్ ప్రాంతంలో నివసించే ఆదిమ తెగల ప్రజల స్వయం పాలనను నిర్ధారించేందుకు భారత ప్రభుత్వం పేసా చట్టం రుపొందించిందన్నారు, పేసా గ్రామకమిటీలు గ్రామాలలో బాధ్యతగా పనిచేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కొత్తగూడలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంట్‌లో చేసిన తీర్మాణానికి ఎంత ప్రాధాన్యత ఉంటుందో పేసా గ్రామసభ తీర్మాణానికి అంత ప్రాధాన్యత ఉంటుందన్నారు. పేసా గ్రామసభల తీర్మాణాలను అధికారులు గౌరవించాలన్నారు. సమావేశంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దనసరి రాజేష్, ఆదివాసీ ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్ కుంజ నర్సింగరావు, నాయకులు వజ్జ రవి, ఈసం రంగారావు, ఈగం యాకయ్య పాల్గొన్నారు.

పాపన్న పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి

- గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్


పాపన్న జయంతిని నిర్వహిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

కురవి, ఆగస్టు 17 : సర్వార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాట పటిమను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కురవిలో శనివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన ధీశాలి సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ అని కొనియాడారు. కురవి మండలకేంద్రంలో సర్వార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గోపా మండల అధ్యక్షడు బాలగాని నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్, నాయకులు తాళ్లపల్లి రమేష్, చీకటి శ్రీనివాస్, చిత్తనూరి శ్రీనివాస్, గోరు రాజన్న, పత్తి వీరన్న, బండారి రమేష్, వీరయ్య, బాలగాని శ్రీనివాసగౌడ్, భరతపురపు వీరన్న పాల్గొన్నారు.

- మరిపెడ : సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమ యువతకు దిక్సూచి అని గోపా సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మరిపెడ విశ్రాంతి భవన్‌లో పాపన్న జయంతి వేడుకలను స్థానిక గోపాసంఘం ఆధ్వర్యానా నిర్వహించగా ఆయన పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. గంధసిరి అంబరీశ, బెల్లంకొండ శ్రీనివాస్, తాళ్లపల్లి రమేశ్, చిత్తనూరి శ్రీనివాస్, చీకటి శ్రీనివాస్, గంధసిరి కృష్ణ, రవి, రమేశ్, వెంకటమల్లేశ్, లింగాల మహేశ్, గుండగాని, గంధసిరి వేణు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి'

డోర్నకల్, ఆగస్టు 17 : మండలంలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల్లో సర్దుబాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంఈవో పూల్‌చంద్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు నర్సింహారావు, సాయిబాబా, శ్రీధర్‌లు మాట్లాడుతూ మండలంలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారని, కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు తక్కువగా ఉన్నచోట ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఆయా పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీని వల్ల విద్యాప్రమాణాలు పెరుగుతాయని చెప్పారు.


దుబాయ్ వెళ్తున్న ఇమామ్‌పాషాకు ఆర్థిక సాయం అందజేస్తున్న మునిసిపల్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు

ఉపాధి కోసం వెళ్తున్న యువకుడికి సాయం

డోర్నకల్, ఆగస్టు 17 : మునిసిపల్ కేంద్రానికి చెందిన ఇమామ్‌పాషా అనే యువకుడు ఉపాధి నిమిత్తం దుబాయ్‌కి వెళ్తున్నాడు. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌ను కలిసి తనకు దుబాయ్ వెళ్లడానికి సాయం చేయా లని వేడుకున్నాడు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ డోర్నకల్ మునిసిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమ, మాద శ్రీనివాస్‌లను కలువమని ఆ యువకుడు ఇమామ్‌పాషాకు సూచించారు. శనివారం మునిసిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, కాంగ్రెస్ నాయకులకు సాయం చేయాలని ఎమ్మెల్యే ఫోన్ వారికి చెప్పడంతో వారు ఇమామ్‌పాషా ఇంటి వద్దకు చేరుకుని దుబాయ్ వెళ్లేందుకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. దీంతో ఇమామ్‌పాషా ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌తో పాటు మునిసిపల్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 17 : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధి కుంటుపడిందని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగుకుమార్, నాయకులు మాలోతు రవీందర్ అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ 9వవార్డు పరిధిలోని విలీన గ్రామం శనిగపురంలో సీపీఐ ఆధ్వర్యంలో శనివారం 'వార్డు బాట- ప్రజా మాట'ను నిర్వహించారు. సీపీఐ ప్రతినిధి బృందం గ్రామంలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంతర్గత రోడ్లు, సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో రవీంద్రయ్య, వెంకన్న, సంతోష్, అబ్బాస్, మహ్మద్ పాల్గొన్నారు.

కొడుకుకు విగ్రహం పెట్టిన తండ్రి


కొడిశెలమిట్టలో ఈసాల రాకేష్ విగ్రహం వద్ద కుటుంబసభ్యులు

గంగారం (కొత్తగూడ), 17 : కరెంట్ షాక్‌తో కొడుకు మృతి చెందడంతో, అతడిపై ఉన్న మమకారంతో కుమారుడికి తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన ఘటన గంగారం మండలంలోని కొడిశెలమిట్ట గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం. గంగారం మండలం కొడిశెలమిట్ట గ్రామానికి చెందిన ఈసాల సారయ్య పెద్ద కొడుకు ఈసాల రాకేష్ గత సంవత్సరం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కొడుకు జ్ఞాపకాలను తనతో ఉంచుకోవాలనే భావనతో తన పొలంలో రాకేష్ విగ్రహం ఏర్పాటు చేశారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

గూడూరు, ఆగస్టు 17 : సీజనల్ వ్యాధులను అరికట్టాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనె కుమారస్వామి అన్నారు. గూడూరులో ఎం సీపీఐ(యూ) జిల్లా కమిటీ సమావేశం కటకం బుచ్చిరామయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఎంసీపీఐ(యూ) గీసుకొండ మండల కార్యదర్శి కందికొండ కుమారస్వామి వరంగల్‌లో జర్నలిస్టు యోగిరెడ్డి మృతికి, కేరళ వరదల్లో మృతి చెందిన వారికి, కోల్‌కత్తాలో అత్యాచార ఘటనలో మృతి చెందిన జూనియర్ వైద్యురాలలకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళ్లర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కంచ వెంకన్న, సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ పాల్గొన్నారు.

మండల వ్యవసాయాధికారిగా స్వామి



పెద్దవంగర, ఆగస్టు 17 : మండల వ్యవసాయాధికారిగా గుగులోతు స్వామి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డోర్నకల్ మండల ఏవో మురళీమోహన్ పెద్దవంగర ఇన్‌చార్జ్ ఏవోగా పని చేశారు. బదిలీల్లో భాగంగా జిల్లా వ్యవసాయ కార్యాలయంలో టెక్నికల్ ఏవోగా పని చేస్తున్న గుగులోతు స్వామినాధ్ మండల వ్యవసాయాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పద్ధతులను రైతులకు తెలియజేస్తానన్నారు.

దంతాలపల్లి ఏవోగా వాహిని



దంతాలపల్లి, ఆగస్టు 17 : మండల వ్యవసాయాధికారిగా పి.వాహిని శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. రైతు రుణమాఫీ విషయంలో నేరుగా రైతు వేదికల్లో ఏఈవోలను సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఏఈవోలు ఏవో వాహినిని మర్యాదపూర్వకంగా కలిశారు.

'నాణ్యమైన భోజనం అందించాలి'


పాఠశాల ప్రిన్సిపాల్‌కు సూచనలు ఇస్తున్న కమిషనర్ శాంతకుమార్

తొర్రూరు, ఆగస్టు 17 : సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మునిసిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. శనివారం తొర్రూరులోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. బాలికలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. డ్రైనేజీ వాటర్ బయటకు వెళ్లడం లేదని ఇబ్బందులు పడుతున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నమాల, మునిసిపాలిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

- భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రవి

తొర్రూరు, ఆగస్టు 17 : రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం మునిసిపల్ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మునిసిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఈఎస్ఐ, పీయఫ్ సౌకర్యాలు కల్పిస్తూ పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. నూతన లేబర్ కోడ్‌ల వల్ల కార్మికుల హక్కులు హరించవేయబడుతున్నాయని, వీటిపై కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ కార్మికులు ప్రసాద్, వెంకన్న, రామస్వామి, కుమార్, మహేందర్, నర్సింహ, శేఖర్ తదితరులు ఉన్నారు.

మరిపెడ హైస్కూల్లో రక్షాబంధన్

మరిపెడ, ఆగస్టు 17 : మరిపెడ హైస్కూల్లో శనివారం విద్యార్థులు ఘనంగా రక్షాబంధన్ జరుపుకున్నారు. 'నీవు నాకు రక్ష- నేను నీకు రక్ష - మనిద్దరం దేశానికి రక్షగా నిలువాలని విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఆ స్కూల్ హెచ్ఎం అనంతరావు పర్యవేక్షించగా టీచర్లు రాంమోహన్, జనార్ధనాచారి, దేవ్లా, నెహ్రూ, స్వప్న, ప్రకాశ్, శౌరీ, రమేశ్‌రెడ్డి, లెనిన్, ప్రసాద్, సారయ్య, సురేశ్, బాబురావు, జహెదా, రాజకుమారి, మంజుశ్రీ, పద్మ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.